## సరదాలు కావద్దు విషాదాలు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఈతలకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....వేసవి సెలవులు వస్తున్నాయి కాబట్టి చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన సమయం వస్తున్నాదని అన్నారు.సెలవులు వస్తే పిల్లలు సంతోషానికి హద్దులే ఉండవు,ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో చెరువులు,కుంటలు,వాగులు బావుల్లో స్నానాలు చేయడానికి పిల్లలు, యువకులు ఎక్కువశాతం శ్రద్ధ చూపుతుంటారని ఈతతో ఎందరో ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనలు జరుగుతున్నాయని ఈత సరదా కోసం వెళ్లి,చెరువుల్లో బావులలో మునిగి పోతుంటారు కాబట్టి పిల్లలు చెరువులోకి వెళ్లేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఈతలకు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# హ్యాట్రిక్ సాధించనున్న బిఆర్ఎస్

**-బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి ,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపిలు**
**జిల్లాలలో ఘనంగా బిఆర్ఎస్ జెండా పండుగ**



మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రతినిధుల సభలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎండి జహంగీర్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు

### మేడ్చల్ జిల్లాలో...

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 25, ప్రభాతవార్త రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించనుందని, మూడో సారి సిఎం కెసిఆర్ కానున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలుగ ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలకు కేవలం సింగిల్ డిజిట్ సంఖ్యలోనే ఎమ్మెల్యే స్థానాలు వస్తాయని మంత్రి మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న జెన్నీ కన్వెన్షన్ హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రతినిధుల మహాసభ స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఈ సభలో పలువురు తీర్మాణాలను ప్రవేశపెట్టటం, మరి కొందరు వాటిని బలపర్చటం, సభలో అందరి సమక్షంలో ఆమోదం పొందటం జరిగింది. ఈ సభలో పలువురు అంశాల వారీగ ప్రసంగించి సంక్షేమ పథకాల అమలుకు, చేపడుతున్న అభివృద్ధి పనులకు సభ ద్వారా ఆమోదం పొందారు. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంకు మంచి చరిత్ర ఉందన్నారు. నియోజకవర్గంలో 434మంది ప్రజాప్రతినిధులు ఉండి వివిధ పదవులో ఉండటం చారిత్రాత్మకమన్నారు. మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేషన్లు, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీలు ఉండి రికార్డు స్థాయి సంఖ్యలో ప్రజా ప్రతినిధులు ఉండటం ప్రాముఖ్యతను సంతరించుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి ఉంటూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నట్లు, అదే విధంగ తనకు సహకరిస్తూ ఉన్నా ప్రజాప్రతినిధులకు, నాయకులకు, నియోజకవర్గ ప్రజలకు తాను రుణపడి ఉంటానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చుకోవటంతో పాటు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాలను ఆవిష్కరించటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై క్షుణ్ణంగ మహిళా ప్రజా ప్రతినిధులు వివరించారని అభినందనీయమన్నారు. ఏదైనా కష్టపడితేనే సక్సెస్ అవుతామని తాను కష్టపడ్డ సక్సెస్ అయ్యా అంటూ మీరు కూడ రాణించాలంటూ మంత్రి మల్లారెడ్డి సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో లేదని మోధీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడినట్లు ఆయన విమర్శించారు. తెలంగాణలో ఇక కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని, రానున్న ఎన్నికల్లో సింగిల్ నెంబర్లలో ఎమ్మెల్యేలు గెలుపు ఉంటుందని ఆయన ఎద్దేవా చేశారు. మూడో సారి అధికారంలోకి రానున్నది బిఆర్ఎస్ పార్టీనేని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో,పట్టణాల్లో బిఆర్ఎస్ జెండాల ఆవిష్కరణ చేయటం జరిగిందని, గ్రామాలు, పట్టణాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రతినిధుల సభకు బైక్‌లపై తరలివచ్చారన్నారు. ఈ సభలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు నందారెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ బి.వెంకటేశ, తూంకుంట మున్సిపాల్టీ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, ఇ.ఉమశ్రీనివాస్, యాదమ్మ, నర్సింగ్‌రావు, మరి కొందరు, మాజీ ఎంపిపిలు ఎన్.యాదగిరి, బి.చంద్రశేఖర్‌యాదవ్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఎఎంసి చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీకోఆప్షన్ జహీర్, తూంకుంట మున్సిపాల్టీ, శామీర్‌పేట, ఎంసిపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, పలువురు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపాల్టీల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, పలువురు మున్సిపాల్టీ అధ్యక్షులు, మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

..మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభకు జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిలు హాజరు కాకపోవటం, పాల్గొనకపోవటంతో ఈ విషయం సభలో చర్చనీయాంశంగ మారింది. ఇటీవల జరిగిన ఆత్మీయ పార్టీ సభలో జరిగిన వాగ్వివాదం, విభేధాలే వారు రాకపోవటానికి కారణమా అంటూ పలువురు చర్చించుకోవటం జరిగింది.

### కల్వకుర్తి మండలంలో ....

**కడ్తాల్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** తెలంగాణ ఏర్పాటైన నాటినుంచి నేటివరకు అమలులో ఉన్న అన్ని సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు అన్నారు. బిఆర్ఎస్ అధినాయకత్వం పిలుపు మేరకు నియోజకవర్గాలలో ప్లీనరీ సమావేశాలలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఎంపిపి కమ్లిమోత్యానాయక్, జడ్పీటిసి దశరథ్‌నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డిలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కార్యక్రమం సందర్భంగా వృద్ధులకు, చిన్నారులకు పండ్లు అందించారు. ఎంపి మాట్లాడుతూ భారతదేశ ప్రజలు తెలంగాణ వైపు చూస్తున్నారని తెలంగాణలో అమలులో ఉన్న సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని రాబోయే రోజులలో దేశంలో బిఆర్ఎస్ హవా కొనసాగుతుందని తెలిపారు. నిరుపేదల కోసం బిఆర్ఎస్ అలుపెరగని పోరాటం చేస్తూ అహర్నిశలు ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మీయంగా ఉంటూ పార్టీకోసం కష్టపడుతున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమానాయక్, చందోజీ, భాస్కర్‌రెడ్డి, జహంగీర్ అలీ, కడారి రామకృష్ణ, ఈరెడ్డి యాదగిరిరెడ్డి, నరేందర్‌రెడ్డి, అశోక్, సర్వేశ్వర్,చెన్నయ్య, నాగార్జున, వెంకటేష్, మహేష్, మంగలపల్లి నరసింహ, ఇర్షద్, ముత్తికృష్ణ, జంగయ్య, శ్రీనునాయక్, రాజు, రాములు, లక్పతినాయక్, పాండునాయక్, సురేష్, కృష్ణ, రాజేందర్, అంజి, మహేష్ పాల్గొన్నారు.

### కొడంగల్ నియోజకవర్గంలో....

**కొడంగల్,ఏప్రిల్ 25ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మూడవ సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సభ(ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమానికి పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు.ముందుగా తెలంగాణా అమరవీరుల స్థూపంకు నాయకులు నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో వ్యవసాయం,రైతుసంక్షేమం,సామాజిక భద్రత,దళిత సంక్షేమం, గిరిజన సంక్షేమం,విద్యా,ఉద్యోగం,పల్లె,పట్టణ ప్రగతి,మైనార్టీ వెల్ఫేర్,ధరల పెరుగుదల,మోడీ వైఫల్యాలు,తెలంగాణాపై వివక్ష,విభజన హామీలు తదితర 13 అంశాలపై కార్యకర్తల హర్షధ్వానాల మధ్య తీర్మాణాలను అమోదించారు.అనంతరం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్,బీజేపీ పార్టీలపై విరుచుకుపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయా పార్టీలు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని,రానున్న 6 నెలలు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు.ప్రతిపక్ష పార్టీల మాటలను నమ్మి మోసపోతే గోస పడుతామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తు ఆదర్శంగా నపిలుస్తున్నదని చెప్పుకొచ్చారు.అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతు 14 ఏళ్ళ సుధీర్ఘ పోరాటంతో సీఎం కేసీఆర్ ఒక్కరే అనాడు తెలంగాణా కోసం బరిలో దిగి తెలంగాణా రాష్ట్ర సాధనతో నేడు రాష్ట్రంలో 60లక్షల సభ్యత్వాలతో పెద్ద కుటుంబంగా బీఆర్ఎస్ పార్టీ మారందన్నారు.దేశంలోనే తెలంగాణా రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా కొనసాగేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.గత ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన రేవంత్‌రెడ్డి కొడంగల్ ప్రజలు ఓడిస్తే ఒక్కడి నుంచి పారిపోయి మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికై ప్రస్తుతం మళ్ళీ కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పడం హస్యాస్పదమన్నారు.ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మృధుస్వభావని,పిలిస్తే పలికే నాయకుడని నరేందర్‌రెడ్డి గెలిస్తే సారి మంత్రి ఖావడం ఖాయమన్నారు. సమావేశంలో కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,కోస్గీ,దౌల్తాబాద్ మండలాల జడ్పీటీసీలు అవుటి నాగరాణి, అరుణ్‌దేశు,కోట్ల మహిపాల్,ప్రకాష్‌రెడ్డి,ఎంపీపీలు పటేల్ విజకుమార్, హేమి భాయి,మధుకర్‌రావు,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,విష్ణువర్ధన్‌రెడ్డి,కోస్గీ మున్సిపల్ చెర్మేన్ మ్యాకల శిరీష,నాయకులు,కొడంగల్ మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్,వెంకట్‌రెడ్డి,నాయకులు బాల్‌సింగ్‌నాయక్,టీటీ.రామునాయక్,మోహన్‌రెడ్డి,ప్రమోద్‌రావు,శేరినారాయణరెడ్డి,దేశ్యానాయక్,నరోత్తంరెడ్డి,నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి, మేకల రాజేష్,కొడిగంటి హరిలతో పాటు ఆయా మండలాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎంపి పోతుగంటి రాములు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ

## ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి డుమ్మా

**-ఎమ్మెల్యే తీరుపై మాజీ ఎమ్మెల్యే గుస్సా**

**కొడంగల్,ఏప్రిల్ 25ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం అట్టహసంగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి హాజరుకాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.కొడంగల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గత రెండు రోజులుగా కొడంగల్‌లోనే మకాం వేసి నియోజకవర్గంలోని పాత ఐదు మండలాలతో పాటు నూతనంగా ఏర్పడిన మూడు కొత్త మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించి సభ విజయవంతానికి కృషి చేసినా మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులు కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కొడంగల్ మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు హాజరు కాకపోవడంతో బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు తారాస్థాయికి చేరుకున్నట్లు స్పష్టమవుతుంది.ఆత్మీయ సమ్మేళనానికి రావాలని సోమవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి స్వయంగా వెళ్ళి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని కోరినా సున్నితంగా తిరస్కరించినట్లు విశ్వసనీయ సమాచారం.కాగా ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే గైర్హాజరు కావడం ఎంతవరకు దారితీస్తావో పార్టీకి నష్టం జరిగే అవకాశాలు స్పష్టమవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## వరి మినీకిట్స్ డాట్ సెంటర్ శాస్త్రవేత్త క్షేత్ర సందర్శన




**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
తాండూరులోని డాట్ సెంటర్ నుండి రైతులకు ఈ యాసంగిలో సాగు చేసిన వరి రకాలైన రుద్రూర్ మరియు వరంగల్ చిరుసంచుల దశలోని వరి రకాలను డాట్ సెంటర్ శాస్త్రవేత్త మరియు సమన్వయ కర్త డా.శేఖర్ యాలాల మండలంలోని కిష్టాపూర్ హాజీపూర్ రైతులతో కలిసి క్షేత్ర సందర్శనలో పాల్గొన్నారు.రైతులకు ఈచిసంచుల రకాల లక్షణాలు పంటకాలం దిగుబడి అంచనాలు పరిశీలించి రైతుల అనుభవాలను సాంకేతికాంశాలను సాగుచేసిన రైతుల నుండి సేకరించి రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలను సూచించారు.రైతులు కేవలం వరి తర్వాత వరి సాగు చేస్తే భూసారం తగ్గుతుందని వానాకాలం ముందు నీటి లభ్యత ఉంటే వేసవిలో పెసర సాగుచేస్తే దాన్ని భూమిలో కలియ దున్నితే భూసారం పెడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ హాజీపూర్ రైతులు రవీందర్,వీరప్ప,బసవరాజు,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలపై రాబంధుల కన్ను.!

**- పట్టణ నడిబొడ్డున దర్జాగా కబ్జా**
**- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**
**- ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలంటున్న స్థానికులు**



ప్రభుత్వ స్థలాన్ని చదును చేయించిన అక్రమార్కులు.. ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్

**తాండూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రభుత్వ స్థలాలపై రాబంధుల కన్నుపడింది. పట్టణంలోని నడిబొడ్డున ఉన్న స్థలాన్ని దర్జాగా కబ్జా చేశారు. రూ. కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని అధికార పార్టీకి చెందిన నెతలు అప్పనంగా నొక్కేయాలని ప్రయత్నం చేస్తున్నారు. కబ్జా స్థలంలో ఏకంగా ఓ కంటైనర్‌ను ఏర్పాటు చేశారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. తాండూరు పట్టణంలోని డాగ్ బంగ్లా రోడ్డు మార్గంలోని సర్వే నెంబర్135లో గతంలో దూదర్శన్ కార్యాలయానికి ప్రభుత్వ స్థలం కేటాయించారు. ప్రస్తుతం దూరదర్శన్ కార్యాలయాన్ని మూసివేయడంతో ఆస్థలంపై నేతల కన్నుపడింది. ఆస్థలం ప్రస్తుతం రూ. కోట్లలో ఉండటంతో ఎలాగైనా కబ్జా చేయాలని కంకణం కట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా ఆ స్థలాన్ని చదును చేయించారు. ఆ స్థలం వారి ఆదీనంలో ఉన్నట్లు ఏకంగా కంటైనర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆయితే ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై బిజెపి పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సెంటు భూమి ఇవ్వాలన్నా అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారని, అయితే, పట్టణ నడిబొడ్డున రూ. కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని అధికార బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు కబ్జా చేస్తుంటే అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్న పట్టించుకునే దిక్కులేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాదీనం చేసుకోవాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భారతీయ జనతాపార్టీ తరుపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై తహసీల్దార్ చిన్నప్పలనాయుడును వివరణ కోరగా ప్రస్తుతం ఆ స్థలం ప్రభుత్వ ఆదీనంలోనే ఉందని అన్నారు. అయితే, ఆ స్థలాన్ని తాము కొన్నామని ఓ నాయకుడు తమకు పత్రాన్ని ఇచ్చాడని, ఆ విషయంపై విచారణ చేస్తామన్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎలాంటి పనులు జరగడం లేదని చెప్పరు.

### నిబంధనలు పాటించని వెంచర్‌పై వార్డుసభ్యుల ఫిర్యాదు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ మక్తాలో చేస్తున్న హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్నారని పలువురు వార్డుసభ్యులు, నాయకులు గ్రామ కార్యదర్శి గౌతమికి ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 879/పార్ట్‌లో హెచ్ఎండిఏ లేఔట్ చేస్తున్నారని నిర్వహకులు నిబంధనలు ఉల్లఘించి పనులు చేపడుతున్నారని వారు పేర్కొ న్నారు. వెంచ్‌కు అవసరమైన అప్రోచ్ రోడ్డు లేకున్నా మక్తాలోని కౌసల్య వెంచర్ లింకురోడ్డును చూపించి లేఔట్ అనుమతి తీసుకున్నారని తెలిపారు. లేఔట్ పక్కన ఉన్న నారాయణరావు చానల్ మూసీ కాలువకు నిర్ణిత సెట్ బ్యాక్ లేకుండా పార్కులాగా చేశారని, కాలువపై ఉన్న వంతెన రోడ్డును మూసి వేస్తుండటంతో రైతులకు ఇబ్బంది కల్గుతుందని పేర్కొన్నారు. గేటెడ్ కమ్యూనిటీ కాకున్నా వెంచర్ చ ట్టూ గోడ నిర్మాణం చేసి గేటు ఏర్పాటు చేశారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, బిలకంటి దావిద్‌రెడ్డిలు ఫిర్యాదు చేశారు.

## పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే కేటాయించాలి

**- మీడియా సమావేశంలో ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులు**

**షాద్‌నగర్, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త) :**
గడిచిన 9 ఏళ్ల పాలనలో ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఒక్క డబుల్‌బెడ్ రూం ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని, షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజలు మిమ్మల్ని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ పరపతి పలుకుబడి పెరిగిందే తప్ప నిరుపేదలకు ఏం దక్కలేదని, ఇకనైనా నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని ప్రతిపక్షా పార్టీలైన కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ, సీపీఐ, సీపీఎం, బీఎస్పీ తదితర ప్రజాసంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్ హాల్ ప్రతిపక్షా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్, వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం, సీపీఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాజు తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన అంజయ్య యాదవ్ బీద ప్రజలకు తీవ్రఅన్యాయం చేశారని, కేవలం ఓటు బ్యాంకుగానే వారిని చూస్తున్నారే తప్ప వారి బాధలను పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 3100 ఇండ్లు నిర్మాస్తామని చెప్పి 2065 మాత్రమే మంజూరయ్యాయని అందులో చివరికి 1880 ఇండ్లు మాత్రమే నిర్మాణం చేపట్టారని ఆయన ఆరోపించారు. చెప్పిన మాటలకు, చేతలకు పొంతన లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. వారం రోజుల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరైన లబ్ధిదారులకు అందించకపోతే షాద్‌నగర్ నడిబొడ్డున రాస్తారోకో చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎండి ఇబ్రహీం మాట్లాడుతూ... నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తిగా నాసిరకంగా నిర్మించారని, గ్రామాలకు దూరంగా నిర్మించారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీపీఎం నాయకుడు రాజు మాట్లాడుతూ.. నియోజవర్గంలో 95.5 శాతం ప్రభుత్వ భూములు పేదల ఇళ్ల నిర్మాణాల కోసం అందుబాటులో ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయని అన్నారు. మరి అవసరమైన ఇండ్లు ఈ తొమ్మిదేళ్లలో ఎందుకు నిర్మించలేదని ఆయన ప్రశ్నించారు. పేదలకు సరిపోని ఇండ్లు మంజూరు చేస్తే భూ పోరాటాలకు మరోసారి సిద్ధం అవుతామని సీపీఎం తరపున ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు పి.రఘు, పీసీసీ సభ్యులు మహమ్మద్ అలీ బాబర్‌ఖాన్, శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, యువ నాయకుడు శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

## బిజెపి ఫ్లెక్లీలు కాదు...బిఆర్ఎస్ ఫ్లెక్సీలనూ తొలగించాలి

**-బిజెపిపై వివక్షతను చూపిస్తే తమ తడఖా చూపిస్తాం**
**-బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి హెచ్చరిక**

**చేవెళ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
పంచాయతీ అధికారులు భారతీయ జనతా పార్టీ ఫ్లెక్సీలు తోలగించడం కాదని, భాతర రాష్ట్ర సమితి ఫ్లెక్సీలు కూడ తోలగించాలి లేకుంటే తమ తడఖా చూపిస్తామని బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంను బిజెపి నాయకుల ముట్టడించారు. ఈ నెల 23న చేవెళ్ళలో జరిగిన అమీత్‌షా విజయసంకల్ప సభకు అత్యధిక సంఖ్యలో జనం హజరు కావడంతో ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు బిజెపి ఫ్లెక్సీలను తొలగించినందుకు నిరసనగా చేవెళ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిచారు.ఈ సందర్భంగా బిజెపి చేవెళ్ల మండల అద్యక్షుడు దేవర పాండురంగారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజిపి ఘన విజయం సాధిస్తుందని ఓర్వలేక ఎంపి రంజీత్‌రెడ్డి ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వంపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే తాము కూడ తగిన బుద్ధి చేప్పాల్సి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు, స్వచ్ఛభారత్ నిధులు, అయుస్మాన్ భారత్ నిధులు, వీదిలైట్ల నిధులు, మరుగుదోడ్ల నిధులు, సిసి రోడ్డు నిధులు, వైకుంఠదామంకు నిధులు, సర్వశిక్ష అభియాన్ నిధులను ఎవరు ఇచ్చారు బిఆర్ఎస్ నేతల ఇంట్లోంచి మంజూరు చేశారాఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే దమ్ముదైర్యం ఉంటే గ్రామ పంచాయతీల్లో కేంద్రం నిధులు ఎన్ని రాష్ట్రం నిధులు ఎన్నిక ప్రదర్శించాలన్నారు. అధికారులు రాజకీయాలకు వాడుకుంటున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. బిజెపి అధికారంలోకి రానుందని బిఆర్ఎస్ నాయకులు కలవర పడుతున్నారన్నారు. బిజెపి నాయకుల ఫ్లెక్సీలను తొలగించినట్లు గానే బిఆర్ఎస్ ఫ్లెక్సీలను కూడ తోలగించాలని, లేకుంటే తమ తడఖాను చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బిజెవైఎం మండల శాఖ అద్యక్షుడు పత్తి సత్యనారాయణ, మండల ఉపాద్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి,అభిషేక్‌రెడ్డి,అభిలాష్, మధుకర్‌రెడ్డి, ఉమా శంకర్, మదుసూదన్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, శ్రీనాథ్,విష్ణు, బాస్కర్, వంశీ, రాజేష్, శివ, మహిపాల్‌రెడ్డి, శ్రీను, గోవర్దన్,రాజు, శ్రీనివాస్, జయసింహా, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.



చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంను ముట్టడించిన బిజెపి నాయకులు

## ధరణి విషయంలో ప్రజలకు నమ్మకం కలిగేలా సమాచారం ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ధరణి విషయంలో ప్రజలకు నమ్మకము కలిగేలా సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి రెవెన్యూ అధికారులు సూచించారు.మంగళవారం ఆర్డీవోలు,తహసీల్దార్లతో ధరణి,డబల్ బెడ్ రూమ్ ,ఓటర్ల జాబితా,బూత్ స్థాయి అధికారుల నియామకంపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...చిన్న చిన్న విసయాలకు ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారని వారికి తప్పుడు సమాచార ఇవ్వకుండా ధరణీ పనులను సక్రమంగా చేపట్టాలన్నారు.రైతులకు సరైన సమాచారాన్ని ఇచ్చి సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కల్పించాలని కలెక్టర్ సూచించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులను తప్పనిసరిగా బూత్‌స్థాయి అధికారులుగా నియమింపజేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి బిఎల్వోలుగా లాగిన్ కావాలని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం ఓటర్ జాబితాలో తొలగించిన వాటిని పున:పరిశీలించి జాబితాలను సవరించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో గల షిఫ్టెడ్ ఓట్లను ప్రత్యేకంగా ఆర్డీవోలు (ఈఆర్ఓ) పరిశీలించి సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.బిఎల్ఓలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.ఒక ఇంటిలో 6మంది ఓటర్ల కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే వాటిని గుర్తించి ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించేటప్పుడు జిల్లా పార్టీల అధ్యక్షుడు నుండి నియోజకవర్గ ఇన్‌చార్జీల పేరు లిఖితపూర్వకంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బెడ్ రూమ్‌ల కోసం ధ్రువికరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ గురువారం నాటికి అర్హులైన వారి జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, ఏప్రిల్25, ప్రభాతవార్త:**
కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజయవంతం చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. పేద, మద్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజుల పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్వామి, డాక్టర్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఔషధరంగంలో పరిశోధనలు నిర్వహించాలి

### -ఏయూలో అనిమల్స్ దినోత్సవం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో ప్రపంచ లాబోరేటరీ అనిమల్స్ డే నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ శాస్త్రవేత్త, ఇ-గ్రూపు లీడర్ డాక్టర్ కె.రాజేందర్‌రావు విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు ఔషధరంగంలో పరిశోధనలు, జంతువుల జీవన విధానం ప్రత్యామ్నాయ చర్యలపై, ఔషధ రంగంలో అవకాశాలపై అవగాహన కల్పించారు. ఫార్మసీ పరిశోధనల్లో జంతువుల ఉపయోగాలను విద్యార్థులకు వివరిస్తూ పౌష్టికాహార విలువలను తెలియజేశారు. పరిశోధనశాల జంతువుల ఉపయోగాలు, సంరక్షణ, 3ఆర్'ఎస్ సూత్రాలను ఆయన స్పష్టీకరించారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో పలు విభాగాల డీన్లు, అధిపతులు వసుధభక్షి, కృష్ణప్రసాద్, హేమంత్, కిరణ్, సునంద్, నవీన్, సయ్యద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింట్లో శుభకార్యానికి ఆర్థిక సహాయం

**యాచారం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పంది లింగం కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ రాజునాయక్ మంగళవారం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన రాజునాయక్కు లింగం కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యంజాల చంద్రకాంత్, పంది నర్సింహ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ముమ్మరం చేయాలి

### -ఎంపిపి కొప్పు సుకన్య భాషా



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కొప్పు సుకన్యభాషా

**యాచారం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**
మండలంలో ఉపాధి హామీ పనులను ముమ్మరం చేయాలని ఎంపిపి కొప్పు సుకన్యభాషా పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కూలీలకు గత సంవత్సరం కూలీ వేతనాలు, ప్రస్తుత పనుల వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. అదే విధంగా పనులను ముమ్మరం చేసేందుకు గాను కొత్త గ్రూప్ సభ్యులను ఏర్పాటు చేసి వారికి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీడీ సక్రియానాయక్, ఎంపీవో ఉమారాణి, ఏపీవో లింగయ్య, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ప్రజలు తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మలేరియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :**
ప్రజలు తమ ఇంట్లో పరికరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ దామోదర్ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా వ్యాధి గురించి అవగాహన ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంటి పరిష్కారాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉంటే దోమలు, ఈగలు అధికమవుతాయన్నారు. దోమల బారిన పడకుండా రాత్రివేళ నిద్రపోయే సమయంలో దోమ తెరలను వాడాలని సూచించారు. గ్రామాల్లో మలేరియా వ్యాధి నుండి ఎలా కాపాడుకోవాలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ రేవతిరెడ్డి, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో మోకాళుకు శస్త్రచికిత్స చేయించుకున్న మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావును పరామర్శిస్తున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే-బీఆర్ఎస్ రాష్ట్రప్రధానకార్యదర్శి సుధీర్‌రెడ్డి, మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

# ఘనంగా బిఆర్ఎస్ జెండా పండుగ



నాగారంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



అహ్మద్‌గూడలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తున్న కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్



ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్‌పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్

**నాగారంలో**
**కీసర, ఏప్రిల్25, ప్రభాతవార్త:** నాగారం మున్సిపల్ పరిధిలోని వివిద వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ మంగళ వారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, కో ఆప్షన్ మెంబర్ షఫీ, నాయకులు కౌకుట్ల రాహుల్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, వామన్, చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

**దమ్మాయిగూడ మున్సిపల్‌లో...**
దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ ఆద్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు కౌకుట్ల తిరుపతిరెడ్డి, వార్డు అధ్యక్షులు మడ్డి పాండుగౌడ్, కో ఆప్షన్ మెంబర్ రజిని వినయ్‌కుమార్, నాయకులు బాల్‌రెడ్డి, రాజు ముదిరాజు, నరేష్‌గౌడ్, నందుగౌడ్, సాయిగౌడ్, శ్రీరాములు, ఎల్లయ్య, సాయిలత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో...**
**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్‌పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామాల్లో గ్రామ కమిటీల అద్య క్షులు, మున్సిపల్ వార్డులో వార్డు అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగురవేశారు. ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, గ్రామాల్లో గ్రామ కమిటీల అధ్యక్షులు పతాకాలను ఎగురవేసి జైతెలంగాణ నినాదాలు చేశారు. అనంతరం దేవర్‌యంజాల్‌లో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధుల సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు. ఘట్‌కేసర్‌తో పాటు గ్రామాల్లో ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్‌పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గులాబిమయంగా చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధ వరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, ఉప సర్పంచులు, వార్డుసభ్యులు, నాయకులు, కార్యకర్తలు వాహ నాలలో ఓఆర్ఆర్ మీదుగా ప్రతినిధుల సభకు వెళ్లారు.

**పోచారం మున్సిపల్‌లో...**
**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్‌తో పాటు ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళ వారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశమై పార్టీ పతాకాన్ని ఏగురవేశారు. అనంతరం శామీర్‌పేట్ మండలంలో జరిగిన మేడ్చల్ నియోజకవర్గ సమావేశానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, నారాపల్లి, పోచారం, యంనంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ తదితర చోట్ల బీఆర్ఎస్ జెండాలను ఏగురవేశారు. అన్నోజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండాను పార్టీ నాయకులు ఏగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అవుశాపూర్‌లో....**
ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మూడోసారి అధికారంలో రావడానికి కార్యకర్తలు సైనికులవలే పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు డొంకెని బిక్షపతి గౌడ్, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, డొంకెని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో..**
**శామీర్‌పేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని శామీర్‌పేటలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, ఆ తరువాత మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రతినిధుల సభకు గులాబి శ్రేణులు అంతా బైక్స్ పై ర్యాలీగ తరలివెళ్లారు. మంగళవారం శామీర్‌పేట మండల కేంద్రం నుంచి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో మండల, గ్రామ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు బైక్స్ పై తరలివెళ్లారు. దేవరయాంజాల్‌లో జరిగిన బిఆర్ఎస్ ప్రతినిధుల సభకు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల నుంచి తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల నుంచి కూడ పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆ మండలాల, మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, జి.మల్లేశ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో బైక్స్ పై నాయకులు అంతా ర్యాలీగ తరలివెళ్లటం జరిగింది. ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించటం జరిగింది. ఆ తరువాత సభకు పార్టీ శ్రేణులంతా తరలివెళ్లారు.



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తదితరులు.



శామీర్‌పేట మండల కేంద్రం నుంచి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా నియోజకవర్గ ప్రతినిధుల సభకు వెళ్లిన గులాబి శ్రేణుల దృశ్యం

# ఔషధనగరి చుట్టూ బఫర్‌జోన్ ఉన్నదా లేదా ?

**-అధికారిక ప్రకటన ఇవ్వాలి**
**-ఎన్ఆర్ఇజిఎస్‌ను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి**
**-గ్రామాలలో ఉన్న బెలుషాపులను నియంత్రించాలి**
**-జిపిలకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలి**
**-కందుకూరు మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్**

**కందుకూరు, ఎప్రెల్ 25, ప్రభాతవార్త:**
హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా చుట్టు బఫర్‌జోన్ అన్న వాదనలు నిజమా కాదా అధికారికంగా తెలియజేయాలని కందుకూరు మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ప్రాంత రైతులు ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూములు కోల్పోయారని అది చాలదన్నట్లు ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూములు తీసుకున్న ప్రాంతానికి ఒక కిలోమీటర్ లేక మూడుకిలోమీటర్ల విస్తీర్ణం చుట్టు బఫర్ జోన్ ఉంటుందని బలమైన వార్తలు వస్తున్నాయని ఈ ప్రాంతంలో ప్లాట్లు చేసిన వారికి హెచ్‌ఎండిఎ వారినుండి అనుమతులు రావడంలేదని పర్మిషన్‌లు నిలిపి వేసినట్లు వార్తలు వస్తున్నాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిపి మందజ్యోతి పాండు అద్యక్షతన కందుకూరు మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఎజెండా అంశాల వారిగా జరిగిన చర్చల సందర్బంగా రెవెన్యూ శాఖ పద్దుపైన జరిగిన చర్చ సందర్బంగా ఫార్మాసిటి ఏర్పాటు కోసం కందుకూరు, యాచారం, కడ్తాల, మండలాల పరిధిలో 19 వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. భూసేకరణ దాదాపు పూర్తి అయిందని ఇందులో చాలామంది రైతులు భూమలు కోల్పోయారని కొంతమంది రైతులు కొంత భూమి ఫార్మాసిటిలో పోయినా కొంత భూమి మాత్రమైనా మిగిలిందని దైర్యంగా ఉన్నారని మిగిలిన భూమి కూడా బఫర్ జోన్‌లోకి వస్తుందన్న ఆందోళన వారిని కలవర పెడుతుందని వాపోయారు. బఫర్ జోన్ అన్న వాదన ప్రజలను భయాందోళనకు గురిచేస్తుందన్నారు. ఈ ప్రాంతలో పరిశ్రమలు వస్తే అభివృద్ది జరుగుతుందని రైతులు త్యాగాలు మరువలేవని పెద్దలు పేర్కొంటు వచ్చారని ఫార్మా సిటి ఏర్పడినా జీరో పొల్యూషన్ ఉంటుందని ఎవరికి ఆందోళన ఉండదని భూసేకరణ సమయంలో చెప్పిన అధికారులు ఈ బఫర్‌జోన్ ఎందుకోసం ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ పద్దుపైన జరిగిన చర్చ సందర్భంగా రైతు బందు ఎంతమంది రైతులకు వచ్చింది రానివారు ఎంతమంది రానివారికి రైతు బందు వస్తుందా రాదా చెప్పాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసందానం చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని ఎన్ఆర్ఇజిఎస్ పనులు కూలీలకు ఉపాది కల్పిస్తున్నా ఉత్పాదకరంగంగా లేదని ప్రతి యేడాది చేసిన పనులే అదేపొలంలోనే చేస్తున్నారని పనులు అటవిడుపుగా సాగుతున్నాయని ఈ పథకం లక్షాలవైపు సాగడంలేదని ఈ కార్యక్రమం ఉపయోగం లేకుండా పోతుందన్నారు. అందుకే వ్యవసాయ రంగానికి అనుసందానం చేసి ఉత్పాదకతను పెంచేలా చూడాలని కోరారు. ఇరిగేషన్ శాఖ పద్దుపైన జరిగిన చర్చ సందర్బంగా సంబంధిత శాఖ అధికారి హబీబుద్దీన్ మాట్లాడుతు ఎన్ఆర్ఇజిఎస్ పనులతో చెర్వుకట్టలపైన ఉన్న చెట్లను తొలగించే విదంగా కార్యక్రమాలు తీసుకోవాలని చెర్వుకట్టలపైన చెట్లు పెరిగి చెర్వుల, కుంటల కట్టలు పటిష్టతను కోల్పొతు ప్రమాద ఘటికలు మోగిస్తున్నాయన్నారు. చెర్వులలో నీరు ఉన్నందున మనుషులచేతనే పనులు చేసే అవకాశం ఉంటుందని ఈ విషయంలో చొరవచూపాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న వివిద రకాల పింఛన్లు అర్హులైన వారందరికి అందేలా చూడాలని సభ్యులు అధికారులకు సూచించారు. అర్హులైన పేదవారు పింఛన్లకోసం దరకాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా పింఛన్లు రావడం లేదని వాపోయారు. ఈ విషయంపైన ఎంపిడిఓ వెంకట్‌రాములు స్పందిస్తు భర్తకు పింఛన్ వచ్చి అతను మరణిస్తే వెంటనే బార్యకు మార్పిడిజరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అలాంటి వారు ఎవరైనా ఉంటే దరఖస్తు చేసుకుంటే నెలరోజులలోగా మంజూరి వస్తుందని తెలిపారు. అర్హులు ఎంపిడిఓ కార్యాలయంలో దరకాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో బెల్టు శాపులవలన మద్యం ఏరులై పారుతుందని దానివలన అమాయక ప్రజలు ఆర్థికంగా శారీరకంగా నష్టపోతున్నారని ఆయా కుటుంబాలు అందకారంలోకి నెట్టబడుతున్నారని సభ్యులు వాపోయారు. ఈ విషయంలో ఎక్సైజ్ శాఖవారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందొళన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎక్సైజ్ సిఐ స్పందిస్తు విధి నిర్వహనలో ఎక్కడ నిర్లక్ష్యంలేదని అక్రమాలకు ప్పాడేవారిపైన కేసులు పెడుతున్నామని అయితే గ్రామాలలో ప్రజలు ప్రజాప్రతినిదులు మాశాఖవారికి సహకరించాలని కోరారు. పంచాయతీ రాజ్ పద్దుపైన జరిగిన చర్చ సందర్బంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలలో నిధులు లేవని వచ్చే నిధులను ఇవ్వడం లేదని జిపి కి సంబందించిన ఖాతాలను ఫీజ్ చేయడం జరిగిందని ఇలా చేస్తే గ్రామాల అభివృద్ధి ఎలాజరుగుతుందని ప్రశ్నించారు. పనులు చేయాలని మాపైన అదికారులు వత్తిడి చేస్తారని పనిచేస్తే సంవత్సరాలు గడిచినా నిదులు లేవని వెంటనే పంచాయతీ ఖాతాలను ఫీజ్‌నుంది తీసివేయాలని జిపిలకు రావలసి సొమ్ము వెంటనే అందించాలని డిమాండ్‌చేశారు. ఈవిషయమై ఎంపిడిఓ స్పందిస్తు ఈ విషయమై ఉన్నతాదికారుల కు నివేదిస్తామని నిదులు అందించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి పాండు, వైస్‌ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, అధికారులు విద్యుత్ ఎఇఇ రమేష్‌గౌడ్, ఎఒ యాదగిరి, ఎంఇఒ క్రిష్ణయ్య, పశువైద్యాధికారి డా రేవతి, డా శేక్‌హుసేన్, ఎంపిఒ విజయలక్ష్మి, సిడిపిఒ హసీనా, ఎంపిఎం కవిత, ఎంపిఒ రవీందర్‌రెడ్డి, ఎక్సైజ్‌సిఐ వీణారెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఇరిగేషన్‌ఎఇఇ హబీబుద్దీన్, అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.



కందుకూరు మండల సర్వసభ్య సమావేశం దృశ్యాలు

## బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలన అవినీతిమయం

### -కాంగ్రెస్‌తోనే పేదప్రజలకు న్యాయం: వజ్రేశ్



వెంకటాపూర్‌లో హాథ్‌సేహాథ్‌జోడో యాత్రలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ సమన్వయకర్త తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్, తేనుగూడెం గ్రామాల్లో మంగళవాం కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన హాథ్‌సేహాథ్ జోడో యాత్ర నిర్వహించారు. వజ్రేశ్‌యాదవ్‌తో పాటు నియోజకవర్గంలోని పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని గ్రామాల్లో పాదయాత్ర చేశారు. వీధుల్లో డప్పుశబ్దాల మధ్య ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బిజెపి, బీఆర్ఎస్ ప్రభుతా ్వలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ పతాకాలను గ్రామకమిటీల అధ్యక్షులు ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు పోచయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం తరుణ్‌గౌడ్, బోడుప్పల్ కార్పొరేటర్ కొత్త అజయ్‌యాదవ్, లీగల్ సెల్ సంయుక్త కన్వీనర్ పాలడుగు అమరేందర్‌రెడ్డి, పీర్జాదీగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త శుశాంత్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ ఉయద్‌కుమార్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్, వార్డుసభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, నాయకులు శ్రీనివాస్, మహేశ్, అంజనేయులుగౌడ్, భాస్కర్‌గౌడ్, పరమేశ్‌యాదవ్, భాస్కర్, స్వామి, యాదగిరి, లక్ష్మయ్య, నర్సింహ్మ, వెంకటయ్య, పోచయ్య, శ్రీనివాస్, కృష్ణయాదవ్, అనిలకుమార్, నర్సింగ్‌రావు, దావిద్‌రెడ్డి, మధు, కృష్ణ, అశోక్, యాదగిరి, శ్రీశైలం, విజయ్‌గౌడ్, బాల్‌రాజ్, ప్రసాద్, బాలక్రిష్ణ, మల్లేశ్, జ్ఞానేశ్వర్, ఐలేశ్‌యాదవ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యాచరణ సిద్ధం చేయాలి



చౌదరిగూడ పంచాయతీ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ రమాదేవి, కార్యదర్శి గౌతమి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:**
పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని సర్పంచ్ బైరు రమాదేవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం మంగళవారం సర్పంచ్ రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పాలకవర్గం పలు అంశాలపై చర్చించి అవసరమైన తీర్మాణాలను ఆమోదించారు. 2023-24 సంవత్సరానికి హరితహారం కార్యాచరణను సిద్దం చేయాలని, ఓయూ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేయాలని తీర్మాణించారు. మక్తా వైకుంఠధామంలో షెడ్డు వేసి అవసరమైన మరమ్మత్తు పనులు చేయాలని, విజయపురికాలనీలోని శ్రీవెంకటేశ్వర దేవాయం, చౌదరిగూడలోని శ్రీసీతారామ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాల్లో భక్తుల సౌకర్యార్థం షెడ్డు ఏర్పాటు చేయాలని తీర్మాణం చేశారు. సాదత్‌ఆలీగూడలోని సర్వేనంబర్ 714లో వెలిసిన అక్రమ లేఔట్‌ను రద్దు చేసేందుకు జిల్లా కలెక్టర్‌కు తీర్మాణం చేసి పంపాలని నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ లేకుండా చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను కూల్చివేసినట్లు కార్యదర్శి తెలిపారు. కొర్రెముల పరిధిలోని ఇళ్ల నుంచి వస్తున్న డ్రైనేజీని చౌదరిగూడ పరిధిలోని డ్రైనేజీలోకి కలుపుతున్నారని తొలగించే చర్యలు చేపట్టాలని తీర్మాణం చేశారు. ఈసమావేశంలో ఎంపిటిసి సభ్యులు నిరుడి రామారావు, పులకంటి భాస్కర్‌రెడ్డి, గ్రామకార్యదర్శి గౌతమి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, పులకంటి సంయుక్త, బైరు లక్ష్మణ్‌గౌడ్, బండ్లగూడెం వాణీగౌడ్, మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, పసులాది నవ్య, కొంగరి శంకర్‌గౌడ్, బిలకంటి స్వాతి, పాలడుగు అరుంధతి, కోఆప్షన్ సభ్యులు వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయ సలహాలు ఇవ్వడం హర్షణీయం: జిల్లా జడ్జి శ్రీదేవి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీదేవి

**యాచారం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**
దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కష్టం వస్తే చెప్పుకోవడానికి ఎవరూ లేరు అనకుండా సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాకు ఒక రైతు వేదికలో పైలెట్ పథకం ద్వారా రైతు న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సీనియర్ న్యాయవాది శ్రీదేవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతు న్యాయ సలహా కేంద్రాన్ని ఆమె ఆర్డీవో వెంకటాచారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు రైతులను ఉద్దేశించి వారి సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి ప్రాజెక్టును ఎంచుకుని న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం ఇలాంటి కేంద్రాల్లో రైతులకు న్యాయ సలహాలు ఇచ్చేందుకు కొంత మంది ఇక్కడ ఉంటూ వారికి సలహాలిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత, వ్యవసాయశాఖ ఎడిఎ గీతారెడ్డి, ఎడి సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, సీఐ లింగయ్య, ఏవో సందీప్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

**అమనగల్లు పట్టణంలో....**
**ఆమనగల్లు, ఏప్రిల్25, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలను కాంక్షించి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. రైతుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి న్యాయ సలహా కేంద్రాలు దోహదపడుతాయని ఆమె వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని రైతువేదిక భవనంలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి గీతారెడ్డి, తహశీల్దార్ జ్యోతి, సిఐ జాల ఉపేందర్‌లతో కలిసి జడ్జి శ్రీదేవి ప్రారంభించారు. అనంతరం స్థానిక వ్యవసాయశాఖాధికారిణి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సమావేశంలో జడ్జి శ్రీదేవి వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం అందించు సేవలను వివరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నిట్టనారాయణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, స్థానిక ఎస్ఐ సుందరయ్య, బాల్‌రెడ్డి, శ్రీలత, నిఖిత, రాణి, సాయిరాం, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

## సేవలతో చిరస్థాయి గుర్తింపు



ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**ఆమనగల్లు, ఏప్రిల్25, ప్రభాతవార్త:**
సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలలో చిరస్థాయిలో నిలిచిపోతాయని లయన్ జి. చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. దశాబ్దాల కాలంగా లయన్స్‌క్లబ్ సేవలు సమాజ శ్రేయస్సు వివిధ రకాల సేవలందిస్తుందని, లయన్స్‌క్లబ్ సేవలకు అంతర్జాతీయ ఖ్యాతిని సంపాధించాయని ఇతర స్వచ్ఛంధ సంస్థలకు ఇవి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. సువర్ణగోవర్ధన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం బస్టాండ్ ఆవరణలో మీల్స్ అండ్ వీల్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు రకాల వంటలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని సువర్ణగోవర్ధన్‌రెడ్డి దంపతులు సమకూర్చగా క్లబ్ సభ్యులు ఉచితంగా అందించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్‌బాబు, నటరాజ్‌యాదయ్యగుప్తలు ముఖ్య అతిథులుగా హాజరై మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కర్నాకర్‌రెడ్డి, కర్ణాటి కొండల్‌రెడ్డి, ఎంగలి బాలకృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకటేశ్, బిచ్యానాయక్, రామ్మోహన్, రవిందర్‌రెడ్డి, కండె పాండురంగయ్య, వెంకటేశ్, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓఎంఐ ఫౌండేషన్ బృందానికి మంత్రి అభినందనలు**
శామీర్‌పేట ఏప్రిల్25, ప్రభాతవార్త : ఓఎంఐ ఫౌండేషన్ సిద్ధం చేసిన ఈజ్ ఆఫ్ మూవింగ్ ఇండెక్స్-ఇండియా రిపోర్ట్ 2022ను స్మార్ట్ సిటిస్ మిషన్, మిషన్ డైరెక్టర్ మరియు జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి కునాల్ కుమార్, మరియు దేశంలోని యూఎన్ రెసిడెంట్ కో ఆర్డినేటర్ షోంబి షార్ప్ సంయుక్తంగా ఈ నివేదికను విడుదల చేశారు. ప్రయాణికుల అవగాహనను అర్థం చేసుకుని యాక్టివ్ మరియు షేర్డ్ మొబిలిటీ ఎంపికలను హైలెట్ చేసే సమగ్ర మొబిలిటీ ఇండెక్స్‌ను అభివృద్ధి చేసినందుకు ఓఎంఐ ఫౌండేషన్‌లోని బృందాన్ని మంత్రి అభినందించారు.

## ఉపాధ్యాయుల స్పౌస్ బదిలీలను వెంటనే చేపట్టాలి

### -13జిల్లాల తరపున కలెక్టర్‌కు, డిఇఓకు వినతిపత్రాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన ఉపాధ్యాయుల స్పౌస్ బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్పౌస్ ఫోరం ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు 13 జిల్లాల్లో ఉపాధ్యాయుల మిగిలిన స్పౌస్ ప్రభుత్వం బదిలీలను చేపట్టాలని కోరుతూ ఆందోళన వ్యక్తం చేసి ఆ తరువాత మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు, డిఇఓకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా స్పౌస్ ఫోరం ప్రతినిధులు తిరుమలేశ్, రాజేశ్, రుక్మిణీ, ప్రవీణ్‌జోషి, అరుణమ్మ, భాగ్యమ్మ, అనంతయ్య, ప్రశాంత్, శ్రీనివాస్‌రావు, అర్చన, లావణ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బోనాలు


లింగారెడ్డిగూడలో బోనాలతో ఆలయానికి బైలుదేరుతున్న మహిళలు

**షాబాద్ ఏప్రిల్24,ప్రభాతవార్త :**
షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామ,లింగారెడ్డి గూడ గ్రామాల్లో సోమవారం బీరప్ప బోనాలు కనులపండువగా జరిగాయి.గ్రామాల్లోని మహిళలు బోనాలు ఎత్తుకొని బీరప్ప స్వామికి నైవేద్యం సమర్పించారు.దారిపోడవున పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు అలరించాయి.ఉత్సవాల్లో జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్‌లు దండు అర్చన సుధాకర్ రెడ్డి,పూజిత శ్రీనివాస్ గౌడ్,ఎంపిటిసి పర్వేద మల్లేష్,గ్రామస్థులు గూడెం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ గ్రామన బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి : చంద్రారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**శంషాబాద్ ఏప్రిల్24,.ప్రభాతవార్త :**
మంగళవారం ఉదయం గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ శాఖ మంత్రి కెసిఆర్ ,రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీ జెండాను రెపరెపలాడించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు,ముఖ్యకార్యకర్తలు,అందరూ విధిగా పాల్గొనేలా చూడాలని తెలిపారు.అనంతరం సాయంత్రం దుర్గానగర్ చౌరాస్తలో జరిగే నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని చంద్రారెడ్డి సూచించారు. విలేకరుల సమావేశంలో చిన్న గొల్కొండ సహకారం సంఘం చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు,హమిదుల్లా నగర్ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్,కవ్వగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాటి మురళీ, నర్కుడ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరటి శేఖర్ ముదిరాజ్, చౌదరిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తగ్గేదేలా

**-మండల సాధన సమితి ఉపాధ్యక్షుడు గోపాల్**



మాట్లాడుతున్న గోపాల్

**పెద్దేముల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తగ్గేదేలేదని మండల సాధన సమితి సభ్యులు,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండాపూరం గోపాల్ హెచ్చరించారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితి సభ్యులు చేస్తున్న రిలే నిరహర దీక్ష సోమవారంతో 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని ఎందుకు మండల కేంద్రంగా ప్రకటించడంలేదని ప్రశ్నించారు. విద్య, వైద్యంకు ఇక్కడి ప్రాంతం దూరంగా ఉండటంతో అభివృద్ధిలో తట్టెపల్లి ప్రాంతం వెనుకబడి ఉందని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, అష్రాఫ్, ముబారక్, పండరి, నజీర్, లాల్అహ్మద్, బిచ్చప్ప, హబీబ్, సోహెల్, సలీం, చంద్రప్ప పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి: రమేష్ గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్,పాశ్చ భాష, రాజేందర్‌రెడ్డిలు

**యాచారం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న మన్నెగూడ వేద కన్వెషన్ హాల్‌లో జరిగే బిఆర్ఎస్ ప్లీనరీని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఏసిఎస్ చైర్మన్ తోటి రాజేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశానుసారం పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలంతా పాల్గొనాలని కోరారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్లీనరీని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు సమావేశానికి ముందు మండల కేంద్రంలో బూత్ స్థాయిలో కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించున్నట్లు ఆయన తెలిపారు.

### కమిషనర్‌ను సన్మానించిన కౌన్సిలర్ మహేష్

**మేడ్చల్ ఏప్రిల్24,ప్రభాతవార్త :**
మేడ్చల్ మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఉన్న రాములు స్థానంలో టిఎస్ త్రిలేశ్వర్ మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపాకా నర్సింహ్మారెడ్డితో కలిసి కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ కమిషనర్ త్రిలేశ్వర్ రావును శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మ,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,బత్తుల శివ కుమార్ యాదవ్,మర్రి శ్రీనివాస్ రెడ్డి,పెంజర్ల స్వామి యాదవ్,వీరమల్ల శ్రావన్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్,నడికొప్పు నాగరాజు ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్ మహేష్,తదితరులు

## పంచాయతీ ఆదాయ వ్యయాల గోప్యతపై వార్డు సభ్యుల నిరసన

**-గత మూడు సమావేశాలకు గైర్హాజరు అవుతున్న వార్డు సభ్యులు**
**-కోరం లేక మళ్లీ వాయిదా పడిన పంచాయతీ సర్వసభ్య సమావేశం**

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రతాప సింగారం పంచాయతీలో నిధుల దుర్వినియోగం, పంచాయతీ బిల్లుల చెల్లింపుల వివరాలు వెల్లడించకపోవడం వంటి అభియోగాల కారణంగా పంచాయతీ సర్వసభ్య సమావేశాలను బహిష్కరించి నిరసన తెలుపుతున్నామని వార్డు సభ్యులు పేర్కొన్నారు. ప్రతాప సింగారం గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశం సోమవారం సర్పంచ్ వి. శివశంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా సమావేశానికి మేజారిటీ సభ్యులు గైర్‌హాజరు కావడంతో సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు పంచాయతీ కార్యదర్శి నరేశ్ తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ అబేదాబేగంతో పాటు పంచాయతీ సభ్యులు మురళీ కృష్ణ, భార్గవి, జంగమ్మలు సమావేశానికి హాజరు కాకుండా పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న ఉప సర్పంచ్‌తో పాటు సభ్యులు మాట్లాడుతూ పంచాయతీలో నిధుల ఆదాయ వ్యయాల వివరాలు వెల్లడించకుండా సర్పంచ్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. పంచాయతీలో పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకుండా అక్రమార్కులకు వంత పడుతున్నాడని అన్నారు. పంచాయతీలో సభ్యులకు కనీస మార్యాద ఇవ్వడం లేదని అన్నారు. గత మూడు సార్లు పంచాయతీ సమావేశాలు కోరం



ప్రతాప సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశానికి గైర్ హాజర్ అయి నిరసన వ్యక్తం చేస్తున్న ఉప సర్పంచ్ అబేదా బేగంతో పాటు వార్డు సభ్యులు

లేక వాయిదా పడుతున్నా సర్పంచ్ వార్డు సభ్యులను కలుపుకుని పోవడం లేదని వారు ఆరోపించారు. సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలతో గ్రామంలో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు వారు తెలిపారు. ఇకనైనా సర్పంచ్ తనతీరు మార్చుకుని పంచాయతీ సభ్యులను కలుపుకునిపోయి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సర్పంచ్ తన వైఖరి మార్చుకోకుంటే తమ ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని సభ్యులు తెలిపారు.

**సర్పంచ్ వి. శివశంకర్ వివరణ**
పంచాయతీ ఆదాయ వ్యయాల్లో ఎలాంటి అవినీతి అక్రమాలు జరుగలేదని అన్నారు. గత మూడు సమావేశాలకు కొందరు సభ్యులు గైర్‌హాజరు అవుతూ గ్రామాభివృద్ధికి అడ్డుకుంటున్నారని అన్నారు. తమ వ్యక్తిగత ఎజెండా అమలు కొరకు సభ్యులు తనపై లేని ఆరోపణలు చేస్తున్నారని సభ్యుల బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు భయపడేది లేదని సర్పంచ్ అన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో సిపిఆర్‌పై అవగాహన

**మొయినాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం మండల ఎంపీపీ నక్షత్రం జేవంత్ అధ్యక్షతన, ఎంపీడీవో సమక్షంలో, డా. దామోదర్ ఆధ్వర్యంలో ఈ కార్యాక్రమాన్ని నిర్వహించారు, సిపిఆర్ శిక్షణ మండలంలోని వైద్య సిబ్బందికి, అంగన్వాడీలకు, పోలీసువారికి, ఇతర డిపార్ట్‌మెంట్‌వారికి సీపిఆర్ శిక్షణ శిభిరం నిర్వహించారు, ఇట్టి శిక్షణను ఉద్దేశించి ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదవశాత్తు, అకస్మాత్తుగా స్పృహతప్పి, పడిపోయినట్లయితే, వారిని ఏ విధంగా ప్రథమిక చికిత్స నిర్వహించి, వారిని ఏవిధంగా కాపాడాలో ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరిగింది, సిపిఆర్ లాంటి శిక్షణ ఇచ్చిన తరువాత వారిని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి ఎలా తరలించాలో శిక్షణ ఇచ్చారు, అభివృద్ధి చెందిన దేశాల్లో గుండెపోటు వచ్చి వందకు 90శాతం మంది బ్రతుకుతున్నారని, అదే మనదేశంలో గుండెపోటు వచ్చినవారు, 70శాతం మాత్రమే బ్రతుకుతున్నారన్నారు, మిగిత 30 శాతం మంది చనిపోవడానికి గల కారణం, ప్రతి ఒక్కరికి ప్రాథమిక శిక్షణ గూర్చి తెలియకపోవడం, వారిని ఆసుపత్రికి తరలించేవరకు వారు మార్గమధ్యలో చనిపోవడం జరుగుతుందన్నారు, అలా జరగకూడదని రాష్ట్ర ముఖ్యంత్రి కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి ఆలోచన మేరకు ప్రతి ఒక్కరికి సిపిఆర్ శిక్షన ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించుకుందన్నారు, ప్రత్యేంగా డా. దామోదర్ అందరికి శిక్షణ తరగతిలో అర్ధమయేవిధంగా సిపిఆర్ శిక్షణను ఇచ్చారు, నక్షత్రం జేవంత్ మాట్లాడుతూ ముఖ్యంత్రి కేసిఆర్ ప్రతి ఒక్కరి కోసం ఇంత గొప్ప కార్యాక్రమాన్ని మనకు ఏర్పాటుచేశారని, మనందరం ఇంత చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు, ఈ కార్యాక్రమంలో సిఎచ్ గోపాల్‌రెడ్డి, మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి వాని, పల్లే దవఖాన డాక్టర్లు, మనీష్ చందర్, శిరీష, సుపర్‌వైజర్లు, ఎ.ఎన్.ఎం.లు ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు, పోలీస్ కానిస్టేబుల్లు, వివిధ శాఖలకు చెందిన వారు పాల్గొన్నారు.




### రంజాన్ పండుగ విందుకు హాజరైన మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ ఏప్రిల్24,ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా మహమ్మద్ యూసుఫ్ పాషా ఇంట్లో ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ విందు కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నూతనకల్ గ్రామంలో యూసుఫా పాషా ఇంట్లో జరిగిన విందు మంత్రి మల్లారెడ్డి పాల్గొని భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన రుక్సానా కుటుంబీకులతో సరదాగా ఫోటోలు దిగారు. అనంతరం నాయకులతో మాట్లాడి వారితో భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్,నాయకులు రాజమల్లారెడ్డి,జగన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,బాబుల్ రెడ్డి,దర్శన్ వెంకటేష్ ,నాయకులు పాల్గొన్నారు.

### యాచారం రైతు వేదికలో నేడు వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం నిర్వహణ

**యాచారం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 25న తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం(అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్) నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా న్యాయ సలహా అధికారి తెలిపారు. వ్యవసాయ న్యాయ సంబంధ సలహాలు కావాల్సిన రైతులు సమావేశానికి హాజరు కావాలని కోరారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టబొమ్మ దగ్ధం



**మేడ్చల్ ఏప్రిల్24,ప్రభాతవార్త :**
మేడ్చల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహన చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుడు..నిజాయితీకి మారుపేరు అయినా ఈటెల రాజేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు,బూతులు తిట్టిన కాంగ్రెస్ నాయకులు ఒకసారి అర్థం చేసుకోవాలి బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉంటుంది మీరు అని ఈటల రాజేందర్ అంటే అతని దిష్టిబొమ్మను దహనం చేయడానికి పురిగొల్పినా కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివు నిస్వార్థం కోసం జైలు శిక్ష అనుభవించిన నువ్వు ఈటల రాజేందర్‌పై మాట్లాడేందుకు అర్హత లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జూకట ప్రేమ్ దాస్,మేడ్చల్ మున్సిపల్ నాయకులు సిహెచ్ శ్రీనివాస్ గౌడ్,లావగం శ్రీకాంత్,జాకల ప్రేమ్ దాస్,మైసరి రాజు,సర్వేశ్వర్,హేమలత రెడ్డి,పద్మ,వంశిందర్ రెడ్డి,రాగం అర్జున్ ,రాజు,ఆనంద్, రాఘవరెడ్డి, వంశీ, అవినాష్,అర్జున్ ,మోజెస్,రాంచంద్రారెడ్డి,బంటీ,గోపు నాగరాజు,రతన్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం

**-టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్**
**-అవుశాపూర్, అంకుశాపూర్ గ్రామాల్లో కొనసాగిన కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర**


కాంగ్రెస్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా అవుశాపూర్‌లో పర్యటిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 24,ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆపార్టీ నాయకులు సోమవారం అంకుశాపూర్ అవుశాపూర్ గ్రామాల్లో పర్యటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ పీసీసీ ఉపాధ్యక్షుడు పాల్గొని ఆయా గ్రామాల్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అవుశాపూర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన జోడో యాత్ర కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను చైతన్యపరుస్తుందని అన్నారు. అటు ప్రధాని మోడీ, ఇటు సీఎం కేసీఆర్‌లు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి అవినీతి పాలన సాగిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తూ భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం చేయడానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, జిల్లా నాయకులు కవాడీ మాధవారెడ్డి, పన్నాల ప్రభాకర్ రెడ్డి, అవుశాపూర్ గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్, అవుశాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల రామలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**-ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్**


కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, జడ్పీటిసి

**కడ్తాల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం అందత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఎంపిపి కమ్లి మొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండలంలోని గోవిందాయపల్లి తండా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని కడ్తాల్ ఎంపిపి కమ్లి మొత్యనాయక్,జడ్పీటిసి దశరథ్‌నాయక్, స్థానిక సర్పంచ్ రామునాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఎంపిపి కమ్లిమొత్యనాయక్, జడ్పీటిసి దశరథ్ నాయక్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరామ్‌నాయక్ వైద్య బృందం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు, నరగామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### వెలిజర్లలో పాఠశాల వేదికను ప్రారంభించిన జడ్పీటీసీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, ఏప్రిల్ 24, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో ఎంపీటీసీ లావణ్య ఆశోక్‌రెడ్డి సహకారంతో కీర్తిశేషులైన వాద్యాల యాదమ్మ, లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థంగా సొంత నిధులతో రూ. 2లక్షల 55 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం షెడ్డు నిర్మాణాన్ని జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ప్రారంభించారు. షెడ్డు నిర్మాణంలో దాతలు రాత్లావత్ బాబు నాయక్ కాంట్రాక్టర్ సంగం గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, కొందన్నగూడ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, వెంకన్నగూడ గ్రామ పంచాయతీ సర్పంచి లక్ష్మణ్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపయ్య, గ్రామ యువ నేత పోలేపల్లి విష్ణుగౌడ్ తదితరులు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే ఈ విద్యాలయాలు ఎంతో కీలకమని, వాటిని బాగు కోసం భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలను అందిస్తామని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, గ్రామస్థులు, ఉపాధ్యాయ బృందం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### లింగంపల్లి గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభం


లింగంపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ అప్పయ్య

**కోట్‌పల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త :**
కోట్‌పల్లి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతల ఆర్థిక సాయం చేయడంతో సోమవారం నాడు ధారూర్ సీఐ అప్పయ్య సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం దాతలు సాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీసీ కెమెరాలతో గ్రామంలో ఏలాంటి నేరాలకు తవులేకుండా ఉంటుందన్నారు. గ్రామంలో ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే గుర్తు పట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు కోసం దాతలు పన్నాల పెంటరెడ్డి రూ. 22వేలు ,పన్నాల రమణారెడ్డి (అశ్విన్ రెడ్డి) రూ. 15వేలు, పన్నాల తిరుపతిరెడ్డి,రూ. 10వేలు, రంజోల్ గోవర్ధన్ రెడ్డి,రూ. 10వేలు, శీలం భీంరెడ్డి రూ. 10వేలు, దీపగారి మల్‌రెడ్డి రూ. 10వేలు,మండల అమరేందర్‌రెడ్డి, రూ. 5వేలు, దొడ్డల వెంకటేష్,రూ. 5వేలు, పన్నాల దయాకర్ రెడ్డి,రూ. 5వేలు, పన్నాల మల్లారెడ్డి,రూ. 5వేలు, మొత్తం అమౌంట్ రూ97 వేలను ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎస్సై సత్యనారాయణ రాజ్,సర్పంచు చంద్రకళ, పెంటారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**కడ్తాల్,ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**
భారతదేశంలో పరిపాలనా సుభక్షం కొరకు, మూడంచెల పరిపాలన పద్ధతులను ప్రవేశపెట్టారని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పరిపాలనా సౌలభ్యం కొరకు ఏర్పాటు చేసిన మూడంచెల స్థానిక సంస్థల పరిపాలనలో స్థానిక పరిపాలన సంస్థలు దేశంలో అద్భుత విజయాలు సాధిస్తున్నాయని సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగము 11వ షెడ్యూల్‌లో పొందుపరిచిన స్థానిక సంస్థలకు అనుసంధానముగా ఉన్న 29 శాఖల అధికారాలు వెంటనే గ్రామ పంచాయతీలకు చేరవయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో విశేష సేవలందిస్తున్న పంచాయతీ కార్మికులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, పెరుమాళ్ల మల్లయ్య, దోనాదుల మహేష్, మూడ సువర్ణ, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మంగలపల్లి నరసింహ్మ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్య గౌడ్, కార్యదర్శి జగన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాలతో సన్మానిస్తున్న సర్పంచ్

### ఎంపిడిఓను సన్మానించిన ఎంపిపి


ఎఫ్ఏసి ఇంఛార్జి ఎంపిడిఓ లక్ష్మీ గౌరివత్సల దేవికి పూలబొకెను అందిస్తున్న ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ

**కీసర,ఏప్రిల్24,ప్రభాతవార్త:**
కీసర మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా ఎఫ్ఏసి ఇంఛార్జిగా వచ్చిన మూడుచింతలపల్లి ఎంపిడిఓ లక్ష్మీ గౌరివత్సల దేవిని సోమవారం మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ శాలువాతో సన్మానించి, పూల బోకె అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ రెడ్డి,ఉష తదితరులు పాల్గొన్నారు.

### అన్నోజిగూడ ఆలయ నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి విరాళం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో నిర్మాణంలో ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం కొరకు లక్షా రూపాయల విరాళాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అందజేసినట్లు చైర్మన్ బి. కొండల్ రెడ్డి తెలిపారు. ఇటీవల అన్నోజిగూడలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మిస్తుండగా ఈ విషయమై గౌడ సంఘం నాయకులు చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రిని కలువగా తన వంతుగా లక్షా రూపాయల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిసిన వారిలో చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, గౌడ సంఘం నాయకులు పోలగోని వెంకటస్వామి, యాంజాల బాస్కర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బాలగోని శంకర్ గౌడ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, కాసుల దానయ్య, అల్వాల దర్శన్ గౌడ్, అల్వాల లక్ష్మయ్య గౌడ్ తదితరులున్నారు.

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**కీసర,ఏప్రిల్24,ప్రభాతవార్త:**
కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్ అన్నారు.సోమవారం రాంపల్లిదాయర గ్రామానికి సంబందించిన 20 మందికి కంటి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించడంతో మంత్రి మల్లారెడ్డి ఆదేశానుసారం హెల్త్ సిటి చైర్మన్ భద్రారెడ్డి సహకారంతో మల్లారెడ్డి హెల్త్ సిటి హస్పిటల్‌కి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించడం జరిగింది.


కంటి ఆపరేషన్ కొరకు మల్లారెడ్డి హస్పిటల్‌కి తీసుకెళ్లిన సర్పంచ్ గరుగుల ఆండాలు మల్లేష్